క్లుప్తంగా

ముక్కోటి ఏకాదశికి ఆలయాలు సిద్ధం

సీతానగరం: మండలంలోని పలు ఆలయాలను శనివారం జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముస్తాబు చేస్తున్నారు. వంగలపూడిలో సీతా రామస్వామి ఆలయం, రఘుదేవపురంలో దాసాంజనేయస్వామి ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

26న దత్త జయంతి

రాజానగరం: స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో కొలువైన దత్తాత్రేయునికి ఈనెల 26న దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరగనున్నాయి. వేకువజామున సాయిబాబాకు ఇచ్చే కాకడ హారతి అనంతరం దత్తాత్రేయునికి అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి సాయిభక్తుల ఆధ్వర్యంలో గురుచరిత్ర పారాయణ జరుగుతుంది. మధ్యాహ్నం హారతి అనంతరం అన్నసమారాధన నిర్వహించి, సాయంత్రం 4.30 గంటలకు గ్రామంలో సాయి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం


ఫాదర్ మాణిక్యాన్ని సత్కరిస్తున్న క్రైస్తవులు

మధురపూడి: ఏసుక్రీస్తు బోధించిన శాంతిమార్గం మానవాళికి అనుసరణీయమైనదని ఆర్‌సీఎం ఫాదర్ మాణిక్యం అన్నారు. కోరుకొండ ఏస్సార్ నగర్ ఆర్‌సీఎం చర్చిలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన వాక్యసందేశాన్నిచ్చారు. క్రైస్తవులందరూ బైబిల్ పఠనం చేయాలన్నారు. ఫాదర్ మాణికం డిసెంబర్ 21న గురుపట్టాభిషేకం పొందిన రోజును పురస్కరించుకుని ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చర్చి ఉపదేశి బెల్లపు డేవిడ్, మేరీ విజయ, ఎం.జోస్పిన్, దివ్య, విక్టర్ శాహ్యూల్, బూసి వసంత్ పాల్గొన్నారు.

'నన్నయ'కు ట్రాక్టర్ బహూకరణ


ట్రాక్టర్‌ను బహూకరిస్తున్న దృశ్యం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోటనీ విభాగం, ఆక్వా కల్చర్ పరిశోధన, అభివృద్ధికి ఉపయోగపడేలా క్యాంపస్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా రూ.10 లక్షలు ఖరీదు చేసే ట్రాక్టర్‌ను బహూకరించారు. ట్రాక్టర్‌తో పాటు రోటవేటర్, టూవీల్ ట్రక్, వ్యవసాయ పనిముట్లు కూడా ఉన్నాయి. వీసీ ఆచార్య కె.పద్మరాజు ట్రాక్టర్‌ను క్యాంపస్‌లోనే డ్రైవ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. బ్యాంకు రీజినల్ హెడ్ పి.కృష్ణయ్య, సీఏజీ హెడ్ నాగేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ ఫణికిషోర్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ పాల్గొన్నారు.

నేడు విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు శిబిరం

అనపర్తి: విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలు సరఫరా నిమిత్తం గుర్తింపు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ వర్గాలు తెలిపారు. అనపర్తి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శిబిరం జరుగుతుందన్నారు. హాజరయ్యేవారు సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, మూడు పాస్‌పోర్ట్ ఫొటోలు వెంట తీసుకురావాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని బిక్కవోలు, రంగంపేట, పెదపూడి, అనపర్తి మండలాల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కృష్ణావతారంలో భజే నారాయణస్వామి


స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రంగంపేట: వడిశలేరులోని శ్రీదేవి, భూదేవి సమేత భజేనారాయణ స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం స్వామిని శ్రీకృష్ణుని అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకుడు చిలకమర్రి మురళీ కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం బుద్ధ అవతారంలో స్వామివారు దర్శనమిస్తారని ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ముమ్మన రాంబాబు రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మావిరెడ్డి నెహ్రూ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆందోళనలు

రాజానగరం: సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయ సెంటర్‌లో పాత ఎన్‌హెచ్‌పై ఆందోళనకారులు కొద్దిసేపు రాస్తారోకో చేసి, మానవహారంగా ఏర్పడ్డారు.


రామవరంలో మొక్కలు నాటుతున్న చిన్నారులు, ప్రజాప్రతినిధులు


బూరుగుపూడిలో కేక్ కటింగ్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సీతానగరంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కొంకుదురులో పండ్లు పంపిణీ చేస్తున్న పద్మావతి, వీరమణి

ఊరూరా.. మనసారా..

- ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు
- పలు సేవా కార్యక్రమాలు

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదేశానుసారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ పాలక మండలి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. వక్తలు మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయతతో పరిపాలన సాగిస్తూ రాజకీయాల్లో నూతన ఒరవడికి జగన్ నాంది పలికారన్నారు. కార్యక్రమంలో సర్పంచి వారా కుమారి, వర్తక సంఘం అధ్యక్షుడు సత్తి వెంకటరామారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఏఎంసీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచి చిర్ల వీర్రాఘవ రెడ్డి, ఎంపీటీసీలు కొండేటి భీమేష్, బండారు శ్రీనివాసరావు, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ చైర్మన్ షణ్ముఖి చిట్టిరాజు, పార్టీ బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి, పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ కన్వీనర్ రొంగల అప్పాజీ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు పడాల కల్యాణ్ రెడ్డి, పాదూరి డేవిడ్‌రాజు, పడాల శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీను, తేతల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

- రామవరంలో సర్పంచి గిరడా గంగాభవాని ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. అదే విధంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, చిన్నారులు గ్రామంలో సుమారు 250 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని అనపర్తి ఏజీపీ అడ్వకేట్ వెలగల లక్ష్మీనారాయణరెడ్డి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వినురెడ్డి పాల్గొన్నారు.

సీతానగరంలో..

సీతానగరం: మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్ అని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్ వద్ద జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల సమాఖ్య సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు (తోటలో రాజు), చల్లమళ్ల సుజీరాజు మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, దాకే రఘు, వలవల వలీ, కోలా శ్రీను, వలవల సత్తిబాబు, మునియ్య, వెంకటేశ్వరరావు, సలాది వాసు, మట్ట నాగయ్య, కాపు, కాండ్రు వీరన్న పాల్గొన్నారు. పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం, చిన కొండేపూడి, రఘుదేవపురం, ముగ్గళ్ల, కూనవరం, ఇనుగంటివారిపేట, మునికూడలి, బొబ్బిల్లంక, ములకల్లంక, మిర్తిపాడు, ఉండేశ్వరపురంలో ఆయా గ్రామాల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పాలన

బిక్కవోలు: పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జిల్లా మహిళ సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ రొంగల పద్మావతి అన్నారు. మండలంలోని కొంకుదురులో జగన్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను సర్పంచి సత్తి వీరమణి, పద్మావతి కట్ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొంకుదురు పీవీ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల పద్మావతి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ కె.కాశీ అన్నపూర్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మల్లిడి కొండదం, పడాల బాబీ, కేవీ శేషాకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సచివాలయం వద్ద కేక్ కట్ చేశారు.

జనరంజకంగా జగన్ పాలన

రంగంపేట: విప్లవాత్మక నిర్ణయాలు, చారిత్రాత్మక పథకాలతో అన్ని వర్గాల ప్రజల ఆదరణతో జనరంజకంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు అన్నారు. సీఎం జగన్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సింగంపల్లి సచివాలయం వద్ద మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో మహిళల పేరుతో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఆయనకే దక్కుతుందన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతి

పెదపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి జరుగుతోందని ఎంపీపీ కేతా తులసి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కట్ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీవీ సాయిబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సచివాలయం కార్యదర్శులు మన్యం శ్రీనువాసు చౌదరి, జి.త్రినాథ్, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకట రమణ, రాష్ట్ర పద్మశాలీల సంఘం రాష్ట్ర కార్యదర్శి పప్పు సింహాచలం, ఎంపీటీసీ సభ్యులు సుందరపల్లి సుధాకర్, చందాళ్ల పార్వతి పాల్గొన్నారు.

జి.మామిడాడలో రక్తదాన శిబిరం

జి.మామిడాడలో వైఎస్సార్ సీపీ నాయకుడు చింతా దొరబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 యువకులు రక్తదానం చేశారు. ముందుగా ఎంపీపీ తులసి, సర్పంచి లంక మున్ని, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి వెంకట పద్మావతి తదితరులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి రామసుబ్బారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, ద్వారంపూడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.

పేదల సంక్షేమమే ధ్యేయం

మధురపూడి: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని వ్యవసాయ సలహా మండలి జిల్లా కమిటీ సభ్యుడు కంటే వినయ్ తేజ అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి రామాలయం సెంటర్‌లో గురువారం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వినయ్ తేజ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింప జేసి, లబ్ధిని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రజా ప్రభుత్వమిదేనన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో రాజానగరం నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. అనంతరం వినయ్‌తేజ, తన సతీమణి సుప్రియ ఆధ్వర్యంలో ఏడుగురు గర్భిణులకు సీమంతం జరిపారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు కేతినీడి అశోక్, పసుపులేటి బుల్లియ్య నాయుడు, మేకా నెహ్రూ రాజు, ఏవీఎస్ఎన్ మూర్తి, పిట్టా కృష్ణ, మహిళా విభాగం నాయకురాలు కంటే సుప్రియ, వైఎస్సార్ క్రాంతి పథం సీసీ నాగభూషణం, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు జ్యోతి, నిర్మలా కుమారి పాల్గొన్నారు.

రాజానగరం మండలంలో..

రాజానగరం: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు, పార్టీ నాయకులు ప్రగడ చక్రి, ఆకుల శ్రీను, సంగీత ప్రసాద్, కామేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాపాక మోషే, జెడ్పీహెచ్ స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ముక్కినాడలో రాజానగరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు అనదాసు సాయిరామ్, రాధేయపాలెంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, శ్రీకృష్ణపట్నంలో ఎంపీపీ మందారపు సీతారత్నం, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



అనపర్తిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు


సింగంపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు


పెదపూడిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కేతా తులసి


రాజానగరంలో వైఎస్సార్ సీపీ నాయకుల సంబరాలు

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక

పెదపూడి: రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు తమ విద్యార్థులు ఎంపికయ్యారని సంపర జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాకూర్తి త్రిమూర్తులు తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి కౌశల్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు దూళ్ల చిన్నారి, పి.సాయిరామ్, తులసి, పీవీవీఎస్ఎల్ తేజస్వి తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. వారు ఈ నెల 30న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను స్కూల్ కౌశల్ క్విజ్ కోఆర్డినేటర్ పి.రామకృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు,, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ సలాది విమల తదితరులు అభినందించారు.


సంపరలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

ఫ్యాక్టరీని తెరిపించాలని కార్మికుల ఆందోళన


ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

బిక్కవోలు: కానేడు గ్రామంలోని లేఆఫ్ ప్రకటించిన బ్లూక్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను తెరిపించాలని ఆ సంస్థ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కంపెనీ ఎదుట ఆందోళన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి టీకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఈ సంస్థలో పనిచేస్తున్నామని, గత అక్టోబర్ చివరి వారంలో యాజమాన్యం ఉత్పత్తిని నిలిపివేసిందన్నారు. ముడి సరకు అందుబాటులో లేని కారణంగా నవంబర్ 27 తేదీన కంపెనీ లేఆఫ్ ప్రకటిస్తూ యూనియన్ కమిటీకి ముందుగా తెలియపరచకుండా నోటీసు జారీ చేసిందన్నారు. ఇదే సంస్థకు చెందిన మిగతా రెండు యూనిట్లలో ఉత్పత్తి జరుగుతోందన్నారు. యాజమన్యం ఉత్పత్తికి అవసరం అయ్యే ఇక్కడి యంత్రాలను తరలించడానికి ప్రయత్నం చేసిందని, వాటిని తరలించకుండా కార్మికులు కాపలా కాస్తుంటే కక్ష సాధింపు దిశగా విద్యుత్, తాగునీటి సదుపాయాలు లేకుండా చేసిందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలోని యూనియన్ అధ్యక్షుడు ఎ.నాగేశ్వరరావు, యూనియన్ జనరల్ కార్యదర్శి వి.రాంబాబు, నాయకులు కె.వెంకటరమణ, రవి, శ్రీను, ఎం.దొరబాబు పాల్గొన్నారు.

హరిత నగరంలా రాజమహేంద్రవరం

- ఎంపీ భరత్ రామ్
- ఉత్సాహంగా హరిత – యువత

రాజమహేంద్రవరం సిటీ: చారిత్రాత్మక రాజమహేంద్రవరాన్ని హరిత నగరంలా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని పేపర్ మిల్లు వద్ద డివైడర్‌లో యువత – హరిత (గో గ్రీన్ చాలెంజ్) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ భరత్‌రామ్, సినీ నటి రతిక రోజ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు పాల్గొన్నారు. తొలుత జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఎంపీ మాట్లాడుతూ దేశంలో 149 కోట్ల మందికి పైగా జనాభా ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటితే యావత్ దేశంలో హరిత విప్లవం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, టీకే విశ్వేశ్వరరెడ్డి, గుర్రం గౌతమ్ పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎంపీ భరత్ రామ్ తదితరులు

సరైన ప్రణాళికతో లక్ష్య సాధన

- నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు
- జాబ్‌మేళాలో 831 మందికి ఉద్యోగాలు
- ఆఫర్ లెటర్లు అందించిన ఎమ్మెల్యే రాజా

రాజానగరం: సరైన ప్రణాళికతోనే లక్ష్యాన్ని సాధించవచ్చని, యువత ఆ దిశగా అడుగులు వేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ సహకారంతో వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ క్యాంపస్‌లో గురువారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. దీనికి 3,643 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 831 మందిని ఎంపిక చేశారు. వారికి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వీసీ ఆచార్య పద్మరాజు చేతుల మీదుగా జాబ్ ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు త్వరలో శంకుస్థాపన

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య నివారణకు జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. రాజానగరం మండలం కలవచర్లలో 104 ఎకరాలలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు సీఎం చేతుల మీదుగా త్వరలోనే వర్చువల్‌గా శంకుస్థాపన జరగనుందన్నారు. కోరుకొండ, సీతానగరంలో కూడా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన యువకుడికి జాబ్ లెటర్ అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వీసీ ఆచార్య పద్మరాజు


జాబ్‌మేళాను పర్యవేక్షిస్తున్న జక్కంపూడి గణేష్

ఉత్సాహంగా చెకుముకి పరీక్షలు

బిక్కవోలు: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి చెకుముకి పరీక్షలు ఎంతో దోహదపడతాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ కొప్పిశెట్టి శ్రీకృష్ణసాయి అన్నారు. పందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెకుముకి మండల స్థాయి పరీక్షలు నిర్వహించారు. వీటిలో ఆ పాఠశాలకు చెందిన పి.భువన తేజ, వి.అఖిల్, టీఎస్ శరణ్య ప్రథమ స్థానం, కొంకుదురు ఉన్నత పాఠశాలకు చెందిన కె.దినేష్ కుమార్, ఎల్.రమ్య, కె.హేమంత్ ద్వితీయ స్థానం సాధించారు. వీరు జనవరి 7న జరిగే జిల్లాస్థాయి పరీక్షల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో హెచ్ఎం చిర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పందలపాకలో విజేతలకు బహుమతులు అందిస్తున్న శ్రీకృష్ణసాయి

నల్లమిల్లిలో టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు

రంగంపేట: జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ సభ్యులు గురువారం నల్లమిల్లి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక సచివాలయం పరిధిలో డీపీఎంఓ డాక్టర్ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గణాంకాధికారి కుమార్‌స్వామి, డీపీహెచ్ఎన్ఓ వసంతలక్ష్మి, డీపీఓ సంధ్యారెడ్డి, డేటా మేనేజర్ రామకృష్ణతో కూడిన బృందం గ్రామంలోని గర్భిణుల ఎంసీపీ కార్డులు, చిన్న పిల్లలకు టీకాల నమోదు రికార్డులను పరిశీలించారు. 19 ఏళ్ల లోపు పిల్లలకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించి పాత రికార్డులతో సరిపోల్చి చూశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ కె.చిన్నారావు, సీహెచ్ఓ కె.జయమణి, ఎంపీహెచ్ఈఓ పి.ప్రసాద్, ఎంపీహెచ్ఎస్ పి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

తప్పిన పెనుప్రమాదం

బిక్కవోలు: పందలపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థికి పెను ప్రమాదం తప్పింది. ఎప్పటికి లాగే బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి సైకిల్‌పై ఇంటి వస్తున్న ఆ విద్యార్థి పెద్ద వంతెను నుంచి రోడ్డు దాటే సమయంలో పక్కనే ఉన్న కాలువలో పడిపోయాడు. అక్కడ ఉన్న కొందరు వెంటనే ఆ విద్యార్థిని రక్షించారు. చిన్న వంతెనకు రైలింగ్ లేకపోవడం తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు

మధురపూడి/రాజానగరం: మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త జీవీఏ ప్రసాద్ అన్నారు. వికసిత్ సంకల్పయాత్రలో భాగంగా రాజానగరం మండలం నందరాడ, వెలుగుబంద గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు, ఫిషర్‌మెన్ సొసైటీ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో మాట్లాడారు. జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని మత్స్యకారులకు సూచించారు. అనంతరం వారికి కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, జిల్లా మత్స్య అధికారి వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.